# పిచ్చుక




## ఇది బుద్ధరాజు సన్యాసిరాజు కథ

**ఎక్కడో సంపాదించిన మిలట్రీ రగ్గుని తలమీదుగా నిండా కప్పుకొని, ముంజూరుకో అడుగు దూరంలో మునగదీసుక్కూచుని ఆలోచిస్తున్నాడు వరహాలు**

బయట వర్షం ఇంకా పడుతూనే వుంది......
అగి ఆగి కొడుతోంది జల్లు......
'ముసురు..... దీనమ్మా... వారం రోజుల్దాకా వదల్దట. మొన్న బస్టాండులో ఎవరో అంటుంటే విన్నాడు. అది గుర్తుకు రాగానే ఒక్కసారి ఒళ్ళు ఝల్లుమంది. అంతలోనే నిస్సత్తువా క్రమించుకుంది వరహాల్ని. 'మరో నాల్రోజులులిలాగే ఉంటే ఇంట్లో గడిచేదేలా ?' ఇదే ఆలోచన ఆయింటి వెన్నులో గూడు కట్టుకున్న పిచ్చుకకూ వచ్చి– 'కిచకిచ' మంది అంతలో మాలచ్చిమి టీ తెచ్చి, వరహాలు ముంధుంచి వెళ్ళిపోయింది.

పిచ్చుక గూటి బయటికొచ్చి కిచకిచమంది. అయిదు వేళ్ళకూ అందినన్ని నూకలు తీసి దానికోసం చల్లి, గంజి గాయటానికి నీళ్ళు పెట్టింది మాలచ్చిమి.

* * *

టీతాగి అక్కడే తలుపుకు చేరబడి కూర్చున్నాడు వరహాలు. 'మరోనాల్రోజులిలాగే ఉంటే ఇల్లు గడిచేదెలా ?' పిచ్చుక గూడు వదలి ''కిచకిచ'మంటూ చూరుచుట్టూ తిరుగుతోంది.... వరహాలు చుట్టూ ఆలోచనలు.

పెళ్ళిరోజు నెలలోజులు కూడా లేదు.. మాలచ్చిమికొక కోకా, నాకో బనీను లుంగి కొనుక్కోవాల....'' ఆలోచిసూ15 కూచున్న వరహాలు అక్కడనుంచీ కదలడంలేదు....

ఈసారి పిచుక కిచకిచలెక్కువయ్యాయి. ఆలోచనలకీ అంతరాయం కలుగుతుంటే వరహాలుకి చిరాకొస్తోంది.....

''ఇల్లు కారతంది..... గడ్డితెచ్చి కన్నాలు కప్పాల...''

వరహాలెంతకీ లేవకపోవటంతో నిగ్రహం కోల్పోయిన పిచుక భయంతోనే కిచకిచమని విరామం లేకుండా అరుస్తూ వాడికి బారెడు దూరంలో వాలింది, నూకలేరుకోవటానికి. చిర్రగా ఉన్న వరహాలు చేత్తో అదిలించాడు. పిచుక అరుస్తూ అక్కడే తిరుగుతోంది.....

మళ్ళీ తరిమాడు....

మళ్ళీ వచ్చింది....

మళ్ళీ తరిమాడు....

మళ్ళీ వచ్చింది....

వరహాలుకి చిరాకు, కోపం తారస్థాయికి చేరాయి. చూరునున్న వెదురు కర్ర విరచి పిచ్చుక వెనుక పడ్డాడు...
పిచ్చుక అరుస్తూ ఇంటోనే తిరుగుతోంది

కానీ బయటికెళ్ళలేదు.... దాంతో కోపంతో ఊగిపోతూ నులకమంచం వాల్చి, దాని మీదికెక్కి వెదురుతో పిచ్చుక గూడు లాగెయ్యటం మొదలుపెట్టాడు...

రక్షించమన్నట్లు ఆక్రోశిస్తూ మాలచ్చిమి చుట్టూ తిరిగి బయటికెగిరింది పిచ్చుక.

మాలచ్చిమికి మనసంతా బరువెక్కింది. పొయిదగ్గర్నుంచి లేచి ఇంట్లోకెళ్ళింది..... పిచ్చుక ఇంకో పిచ్చుక తోడుగా లోపలికొచ్చింది.... వరహాలు శ్రమపడి మొత్తం గూడు కెలికేశాడు... 'టప్'మని క్రింద పడిపోయింది గూడు. గుండెలో కలుక్కుమంది మాలచ్చిమికి. రెండు పిచ్చుకలూ వెన్నులో నిల్చున్నాయి నిస్సహాయంగా. మాలచ్చిమికి కళ్ళలో నీళ్ళు తిరిగాయి. "ఏంది మావా ఈపని? నోరులేని జీవి నిన్నేం చేసిందని ఇంతపని చేసినావూ? అలిమినీ బలిమి కొడితే, బలిమిని బ్రహ్మదేవుడు కొడతాడంట.... దాని ఉసురు మననకి తగుల్తాది....." అంది.

"అవునే నీకంతే.... నువ్వు శాస్త్రాలు చెప్తావు. ఇది నా కొంప గుల్ల చేస్తుంది.... తిన్నఇంటి వాసాలు లెక్క బెడతంది.... ఇల్లంతా కన్నాలు బెడతంది..... మనశ్శాంతి లేకుండా చేస్తుంది. ఇంకేం జెయ్యాల? నాకు శాస్త్రాలు జెప్పొచ్చావుగానీ, నువ్వెళ్ళి ని పన్జూసుకో". అని వెదు కర్రతో గూడును చుట్టి బయట పారేసి వచ్చి ముసుగేసి కూచున్నాడు మళ్ళీ ముంజూరు దగ్గర.

కోపంవస్తే వరహాలు నిజంగా మూర్ఖుడే. మాలచ్చిమి కాదుకదా భగవంతుడు చెప్పినా వినడు. తన గుండెను తీసి బయట పారేసినట్లు మూగగా రోదిస్తోంది పిచుక....

గత్యంతరం లేక మిత్రుని అనుసరిస్తోన్న పిచుక ముంజూరు దగ్గర మునగదీసి కూర్చున్న వరహాల్ని చూసి –

"వీడింట్లో గూడు కట్టుకున్న నన్ను తరిమే బదులు తన గుండెలో గూడు కట్టుకున్న మూర్ఖత్వాన్ని తరిమిఉంటే బాగుండేది కదా...." అనుకొని బయటి వెళ్ళబోతూ ఏదో గుర్తొచ్చి మళ్ళీ వెనక్కి, పొయ్యిదగ్గరికొచ్చి, మాలచ్చిమి పక్కనే వాలి చిన్న గొంతుతో 'కిచకిచ'మంది.

పిచుకను చేతిలోకి తీసుకుని నిమిరింది మాలచ్చిమి.

* * *

ముసురు తెరిపిచ్చి మూడురోజులైంది. బస్టాండులో వరహాలు వళ్ళు తెలియకుండా కష్టపడుతున్నాడు...

"మాలచ్చిమికి పెళ్ళిరోజుకో కోకా, తనకో లుంగీ బనీను, ఇల్లు బాగు చెయ్యటం...." ఓవే తన బాధ్యతలు. పైన ఎండ మండిపోతోంది... కింద కాళ్ళు మంటలెత్తుతున్నాయి. ఎత్తే మూటలు ఎత్తి బస్సుల్లో వేస్తున్నాడు... దించాల్సిన మూటలు బస్సుల్లోంచి దించుతున్నాడు. మూటతో నిచ్చెన దిగుతుండగా వినిపించింది వరహాలుకి.

"ఓయ్... సర్దారు... తొరగా దిగు...." అని కండొక్టర్ శాలీ —, నాకీ ఆ బస్సుల్లోనూ ప్రేకుల్లోకపోవడానికవకాశం ఉండే ప్రైవేటు కంపెనీ సైకిలుతోనూ పోలీసు కారు, పోస్ట్‌మేన్.

ఎవరినో అనుకొని అటూ ఇటూ చూశాడు వరహాలు.

"సాల్లే.... బోడి వెక్కింగూ నువ్వూనూ... దీనమ్మా..... పొద్దుట్నుంచీ సత్తన్నాను. ఈ మునిసిపాలిటీ సుబలేకలు పంచలేక... దిగు... దిగూ....." అన్నాడు. దిగి మూటలు ప్రక్కన బెట్టి వచ్చాడు వరహాలు.

"సర్దారూ అంటే ఎవర్నో అనుకున్నానండీ...." అన్నాడు సంజాయిషీగా.

"ఎవర్నో ఎందుకంటాను, మునిసిపాలిటీ జాగాలో భవంతి కట్టినోడివి, నువ్వు గాకపోతే పపంచకంలో ఎవుడో ఎందుకవుతాడయ్యా... సర్లే..., నాకెందుగ్గానీ ఇక్కడ వేలిముద్రెయ్యి" అన్నాడు. ఐదోక్లాసు చదినవాడికి మూడో



క్లాసువాడు లోకువ. మూడో క్లాసు వాడికి మూటలెత్తేవాడు లోకువ! నిజానికి పోస్టుమెన్‌కి వరహాలుకి చివరి రెండు వర్గాలకంటే పెద్ద తేడా లేదు.

అయినా వరహాలు పోస్టుమేన్‌కి లోకువగా కనబడ్డాడు వాడి కాళ్ళదగ్గరకొచ్చి లెటరు డెలివరి చెయ్యాల్సొచ్చిందని ప్రిస్టేజీ ఫీలయ్యాడు....

అదే కసి కింద మారింది....

అందుచేతనే, ఆ లెటర్లో వరహాలు నాశనం ఉందని తెల్సికూడా చెప్పకుండా, బలవంతాన వేలిముద్రేయించుకొని పల్లికిలించుకొని తుర్రుమన్నాడు....

టీ కొట్టు నాయర్ చదివి చెప్పాక గాని తెలియలేదు మూర్ఖుడికి –

అది మునిసిపల్ ఆఫీసునుంచొచ్చిన నోటీసనీ, దాని ప్రకారం తను పద్నాలుగు రోజుల్లో తన ఇల్లు పడగొట్టక పోతే వాళ్ళే ఆపని చేస్తారనీ.

అర్ధరిచ్చిన టీ చల్లారిపోయింది....

మూర్ఖుడి జవసత్వాలూ సన్నగిల్లాయి...

మనసులో మాలచ్చిమి మెదిలింది....

బుర్రలో, ఆమె అనాడన్న మాటలు గింగిర్లెత్తుతున్నాయి. "అలిమిని బలిమి కొడితే ......"

* * *

పెళ్ళిరోజు రానే వచ్చింది.....

ఆరోజే వాళ్ళ నాలుగో పెళ్ళిరోజు.

అనుకున్నట్టుగానే మాలచ్చిమికొక కోకా, తనకో లుంగీ బనీనూ కొని తెచ్చాడు వరహాలు. కానీ ఇల్లు బాగు చేయించలేదు పొద్దున్నే లేచి మాలచ్చిమి ఇల్లలికి సున్నంతో ముగ్గులు పెడుతుంటే —

"ఎందుకే పిచ్చి సన్నాసీ ఇంతహడావిడి?" అని అన్నాడు.

మాలచ్చిమి తెల్లబోయింది....

అయినా వరహాలు విషయాన్ని దాచి, ముంజూరు దగ్గిన్నాడాలోచిస్తూ ....

పన్నెండు కావస్తోంది....

ఇంటిదురుగా తుమ్మచెట్టు కొమ్మకి గూడు వేలాడదీసుకున్న ఆ పిచుక – అదే పిచుక – మామూలుగా మాలచ్చిమి పిలుపుకోసం ఆత్రంగా ఎదురు చూస్తోంది... మాలచ్చిమి వంట చేస్తోంది..

ఆలవోకగా ముంజూరులోంచి బయటకు చూసిన వరహాలు మొహం వివర్ణమైంది....

వాడికెదురుగా –

చెప్పుల్లేని రెండు జతల కాళ్ళూ,
వాటి మీద ఎత్తికట్టిన లుంగీలూ!
బలమైన రెండు జతల బూట్లూ,
వాటి మీద కాకీ పాంట్లూ !!
మరోజత నిగ నిగలాగే చెప్పులూ,

## పగ


అంతిమ క్షణాల్లో ఓ భర్త తన భార్యతో "నే నేను చనిపోయాక మన ఎదురింటి కుమార్‌ని పెళ్ళి చేసుకోమ్మని" భార్యను కోరాడు

భార్య ఆశ్చర్యపోయి "మీరేమంటున్నారో తెలుసా? కుమార్ మీ అగర్భ శత్రువు కదా" అంది.

అవును జీవితాంతం అతని పై పగ తీర్చు కోవాలని ప్రయత్నించి విఫలమయ్యాను. కనీసం చచ్చయినా సాధించాలని" అన్నాడు.

— ఎమ్

## జ్యోతిష ఫలితాలు - 2




మీ అంతస్థు పెరుగుతుంది

వాటి మీద ఖరీదైన పెంట్లు !!!

వరహాలుకి కళ్ళు బైర్లు కమ్మాయి...

మూసుకొని విప్పి మళ్ళీ చూశాడు....

అదే దృశ్యం !

ఈ దృశ్యాన్ని ఏదో రోజు చూస్తానని తెలుసు వరహాలుకి. కానీ ఈ రోజనుకోలేదు.

"ఎవడ్రా ఇంట్లో ?"

తాటి కమ్మల మీద లాఠీ చప్పుడుతోబాటు కర్కశమైన స్వరం.

వరహాలు చివాల్న లేచి నిగనిగలాడే చెప్పులమీద పడి –

"ఈ ఒక్కరోజు గడువివ్వం"డని వేడుకొన్నాడు....

చెప్పులు వెనక్కి నడిచాయి....:

"ఆఁ! ఆఁ! ఒక్కరోజేటి ఖర్మ.... తంవురెప్పుడు రమ్మంటే అప్పుడే వత్తాం... మారాజు కొడుకువి గదామరి...."

అని కొంచెం ప్రక్కకి తిరిగి —

"ఎల్లండ్రా... సూత్తారేమిటి .... బొటన్లాగానీ పెట్టాలా ?" అని హుకుం జారీ చేసింది. ఓ జత బూట్ల మీదున్న ఆకారం. చెప్పుల్లేని రెండు జతల కాళ్ళు చక చక ఎక్కేశాయి పూరింటి మీదకి.

కంటినిండా నీటితో మూగ ప్రేక్షకుడయ్యాడు వరహాలు మాటల గందరగోళం విన్న మాలచ్చిమి బయటికొచ్చి చూసి, నీరుగారిపోయింది. నోట మాట పెగల్లేదు మాలచ్చిమి పిలుపు కోసం పెరటి వేపే చూస్తున్న పిచుక ఇంటి వెన్ను మీద రాబందుల్లాంటి ఇద్దరినీ, వాళ్ళు చేస్తున్న పనినీ చూసి, ఏదో ఘోరం జరుగుతోందని గ్రహించి తుర్రున ఎగిరి వచ్చింది....

విషయం దానికీ అర్థమయ్యింది.

వరహాలు చుట్టూ, మాలచ్చిమి చుట్టూ కిచకిచమంటూ నాలుగుసార్లు తిరిగింది.

వాళ్ళు నిస్తేజంగా చూస్తూ ఊరుకున్నారు.... పై కప్పుమీదికెగిరి వాళ్ళిద్దరి చుట్టూ కిచకిచమంటూ తిరిగింది.... వాళ్ళు అదిలించేశారు....

రెక్కలు అలిసి ఓ ప్రక్కగా వాలి పేద తీర్చుకుంటూ –

"నన్ను తమ గుండెల్లో పెట్టుకొని పెంచుతున్న దేవతా మూర్తులీనాడిలా గూటిని కోల్పోతుంటే నిస్సహాయంగా చూస్తున్నానే తప్ప ఏమీ చేయలేకపోతున్నాను కదా !" అనుకుంది...

వరహాలు వేపు చూసింది....



వాడు వాళ్ళదగ్గర ఏదో ప్రాధేయ పడుతున్నాడు....

మాలచ్చిమి చూసింది....

ఆమె ఏడుస్తూంది.

పిచుక భరించలేకపోయింది...

ఒక నిశ్చయానికొచ్చింది.

ఆవేశం తెచ్చిన బలంతోనూ, వాయు వేగంతోనూ తుర్రున ఎగిరి వెన్ను మీదున్న వారి మొహాన్ని గుద్దింది. వాడికి కళ్ళు బైర్లుకమ్మి, పట్టుతప్పి కిందికి దొర్లి పోయాడు. మళ్ళీ ప్రక్కకి కొంత దూరమెగిరి, ప్రళయ రుద్రుడిలా తిరిగొచ్చి అప్పటికే దిగిపోతున్న రెండో వాడిని గుద్దింది. వాడూ దొర్లిపోయాడు.

ఇటు తిరిగింది.

తన సంకల్పం నెరవేరుతూందని గ్రహించిన పిచుక ద్విగుణీకృతోత్సాహంతో వెనక్కి వెళ్ళి, కాకీ బట్టల మనుషుల మీదికొస్తోంది – అరుస్తూ, అదే వేగంతో. వాళ్ళప్పటికే కోపంగా ఉన్నారు.

రెండు క్షణాల తరువాత రెండు లాఠీలూ ఒకేసారి గాల్లోకి లేచాయి.

రెండూ గాల్లో కలుసుకున్నాయిగానీ చప్పుడు చెయ్యలేదు. – మధ్యలో పిచ్చుక ఇరుక్కుంది గాబట్టి. ప్రాణాలు గాలిలో కలిసిపోగా, పిడికెడు మాంసం ముద్ద దబ్బున పడింది, నేలమీద.

కెవ్వున కేకేసి కూలిపోయింది మాలచ్చిమి.

త్రుళ్ళి పడ్డాడు వరహాలు – తన గుండె జారి నేలమీద పడినట్టు.

నెమ్మదిగా నడుస్తూ వచ్చి చనిపోయిన పిచ్చుకని రెండు చేతుల్లోకి తీసుకుని గుండెల కదుముకున్నాడు.....

ఆ గుండె ఆవేదనని చూడలేక రెండు కన్నీటి బొట్లు కనుకొలకుల్లో కొచ్చి దాక్కుని, జారి, పారిపోయాయి.

రెచ్చిపోయిన పోలీసులు రెట్టింపయిన క్రోధంతో ఆయింటి కమ్మలు పీకసాగారు.



కె.ఎన్. వై. పతంజలి

'జంతరునాటి అలమండ'

సీరియల్ అతిత్వరలో